


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024




# వైసీపీ ప్రభుత్వం 89 మంది సలహాదారుల కోసం చేసిన ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు



* శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు
* వీరి జీతభత్యాలు ఏ పద్దు కింద చెల్లిస్తున్నారో వెల్లడించాలి
* సలహాదారుల పేర్లయినా ముఖ్యమంత్రి గారికి తెలుసా?
* వైసీపీ ప్రభుత్వంలో ప్రజాధనం సలహాదారులపాలు
* ఏ అర్హతలతో ఆ పదవులు ఇచ్చారో చెప్పాలి
* ఎవరు ఏ సలహా ఇచ్చారో... దానివల్ల ప్రజలకు కలిగిన మేలు ఏమిటో బయటపెట్టాలి?
* ప్రజలకు మేలు చేసే సలహాలు ఇద్దామనుకొన్నా వినే పరిస్థితి లేదని కొందరు సలహాదారులు రాజీనామా చేశారు
* కేంద్ర మధ్యంతర బడ్జెట్ ను జనసేన పార్టీ స్వాగతిస్తుంది
* జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'వైసీపీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు. ఇందులో ప్రధాన సలహాదారుడు శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహాదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏమిటో.. ఆ సలహాల వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు.. అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాల'ని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు డిమాండు చేశారు. సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారు... ఈ ముఖ్యమంత్రికి తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమిటో కూడా తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడా బయటపెట్టాలని కోరారు. గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ " ఇబ్బడిముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా వైసీపీ ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొంది. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహాదారులను నియమిస్తారేమో అని గౌరవ హైకోర్టు ఆశ్చర్యపోయింది. సలహాదారులు కూడా ప్రజాసేవకు నియమితులైనవారే అనీ, అంతా తగిన అర్హతలు ఉన్నవారినే నియమించామని ప్రభుత్వం తెలియజేసింది. ప్రభుత్వం ఆయా శాఖలవారీగా ఏ నిర్ణయం తీసుకున్నా, సలహాదారులను అడిగే తీసుకుంటున్నామని తెలిపింది. ప్రభుత్వం వారి వివరాలను మాత్రం బయటపెట్టలేదు.

### * సలహాలతో తీసుకువచ్చిన పాలసీలు ఏమిటి?

సలహాదారులు సైతం ముఖ్యమంత్రిని, ప్రభుత్వ ముఖ్య అధికారులను కలవలేని దౌర్భగ్య పరిస్థితి ఉంది. దీంతోనే వైసీపీ నియమించిన సలహాదారుల్లో కొందరు రాజీపడలేని వ్యక్తులు ఉన్నారు. వారు రాజీనామా చేసి వెళ్లిపోయారు. శ్రీ సుభాష్ గార్గ్, శ్రీ రామచంద్రమూర్తి, శ్రీ జుల్ఫీ లాంటి వారు ఈ ప్రభుత్వంలో తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకొని వెళ్లిపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో తమ అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారు. వీరు ఇచ్చిన సలహాలు ఏమిటో, దాని వల్ల తీసుకున్న పాలసీలు ఏమిటో ప్రజలకు తెలియజేయాలి.

### * సమాంతర పాలన కోసమేనా?

అసలు ఇప్పటికీ ఎంత మంది సలహాదారులున్నారు, వారికి నెలవారీ అవుతున్న ఖర్చులు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాసనసభ వేదికగా సమాధానం చెప్పాలి. 89 మంది సలహాదారుల్లో ముఖ్యమంత్రికి ఎంత మంది తెలుసో కూడా చెప్పాలి. హైకోర్టు కూడా ఇది అనవసర ఖర్చు, అనవసర హంగామా అని ప్రభుత్వ తీరును తప్పుపట్టింది. ప్రభుత్వంలో ఎంతో మెరికల్లాంటి అధికారులను, మంత్రులను ఉపయోగించుకోకుండా ప్రభుత్వం కావాలనే వారిని పక్కన పెట్టింది. సమాంతర పాలన తీసుకువచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించడం అంటే మాటలు కాదు. దీనిపై సమగ్ర విచారణ జరగాలి. అసలేం జరిగిందో ప్రజలకు తెలియాలి. వీరికి ఏ పద్దు కింద జీతాలు, అలవెన్సులు, ఇతర ఖర్చులను చేశారో సమాధానం చెప్పాలి. ఒక ముఖ్య సలహాదారుకి రూ.140 కోట్లు ఖర్చు చేయడంలో ఆంతర్యం ఏమిటో కూడా ప్రజలకు తెలియాలి. ఐబీ సిలబస్ ద్వారా అద్భుతాలు జరిగిపోతున్నట్లు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తోంది. ఇప్పటి వరకు సీబీఎస్ఈ సిలబస్ అంటూ ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం ఐబీ సిలబస్ తో విద్యార్థుల దశ మారుస్తామంటూ ప్రకటనలు ఇస్తోంది. అసలు ఇది ఏ సలహాదారుడు ఇచ్చిన సలహానో ప్రభుత్వం బయటపెట్టాలి. ఐబీ సిలబస్ కు పెడుతున్న ఖర్చుపై గతంలోనే జనసేన పార్టీ నిజానిజాలను మీడియా ముఖంగా బయటపెట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆ సిలబస్ వల్ల పెద్దగా ఒరిగేది లేకున్నా ప్రభుత్వం కావాలనే తొందరపెడుతూ సిలబస్ అమలు దిశగా ముందుకు వెళ్తోంది. దీనిలోని అసలు విషయాలు బయటకు రావాలి.

### * కేంద్ర మధ్యంతర బడ్జెట్లో మంచి ఆలోచనలు




కేంద్రం గురువారం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ భావిభారతాన్ని ఆవిష్కృతం చేసింది. మహిళలు, రైతులు, యువతతో పాటు దేశంలోని మౌలిక వసతులపై దృష్టి పెట్టడం మంచి పరిణామం. యువత ఆలోచనలకు స్టార్టప్ లుగా రూ.లక్ష కోట్ల కార్పస్ ఫండ్ ను 50 సంవత్సరాలు వడ్డీ లేని రుణాలుగా ఉపయోగించుకునేలా తీసుకున్న నిర్ణయం అభినందనీయం. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సైతం యువతను ప్రోత్సహించేలా రూ.10 లక్షల ఆర్థిక అండతో వారిని స్వయంశక్తి సాధకులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం యువతకు వెన్నుదన్నుగా నిలిచేలా నిర్ణయం తీసుకోవడం వల్ల యువశక్తికి మరింత బలం చేకూరుతుంది. మధ్య తరగతి వారికి ఇంటి కలను నెరవేర్చేలా కేంద్రం భరోసా ఇవ్వడం ఆహ్వానించదగింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్లను నిర్మిస్తామని చెప్పడం మంచి నిర్ణయం. సోలార్ రూఫ్ టాప్ లో భాగంగా 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు అందిస్తామని చెప్పడం మధ్యతరగతికి వరంగా చెప్పవచ్చు. అంత్యోదయ కార్డులకు రేషన్ సరఫరా నిర్ణయం 5 సంవత్సరాలకు పొడిగించడం పేదలకు ఎంతగానో తోడ్పాటునిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలకు సాధికారత వస్తుంది. అలాగే పొదుపు సంఘాల్లోని మహిళలు సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడేలా కేంద్రం చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. పర్యాటకరంగం మీద కేంద్రం దృష్టి పెట్టింది. అత్యంత తీర ప్రాంతం ఉన్న ఆంధ్రా పర్యటక రంగం మీద దృష్టి పెడితే అత్యధిక నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చే వీలుంటుంది. దీనిద్వారా యువతకు ఉపాధి పెరుగుతుంది. మెట్రో ప్రాజెక్టులను ఇతర నగరాలకు విస్తరిస్తామని బడ్జెట్ లో చెప్పడంతో భవిష్యత్తు ఆశలను చిగురింపచేస్తుంది. విభజన చట్టంలో చెప్పిన విధంగా విశాఖ నగరానికీ, విజయవాడ – గుంటూరు – మంగళగిరి – తెనాలికి మెట్రో ఇస్తే ఇవి గ్రోత్ కారిడార్లుగా అభివృద్ధి చెందుతాయి. కేంద్రం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ అన్ని రంగాలకు, వర్గాలకు మేలు చేసేలా ఉండటాన్ని జనసేన పార్టీ స్వాగతిస్తుంది'' అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీమతి పాలవలస యశస్వి, పార్టీ నేతలు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, శ్రీ పోతిన వెంకట మహేష్, శ్రీ నేరెళ్ల సురేష్, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ మండలి రాజేష్, శ్రీమతి పార్వతి నాయుడు, డాక్టర్ పి.గౌతం రాజ్, శ్రీ అక్కల రామ్మోహనరావు, శ్రీ బేతపూడి విజయ శేఖర్, శ్రీ తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024







## జనసైనికులకు దిశానిర్దేశం చేసిన వరికూటి నాగరాజు

శతఘ్ని న్యూస్: కనిగిరి, జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి నాగరాజు మరియు జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి సాదుకొండలరావు గురువారం కనిగిరి కార్యలయం, పామూరు పార్టీ కార్యాలయంలో జనసైనికులతో చర్చించి పార్టీ బలోపేతం గురించి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రహిముల్లా, పామూరు మండల అధ్యక్షుడు దర్శి ఏడుకొండలు, ప్రకాశం జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, అంజి నాయుడు, గోస్ట్ సునీల్, కుమార్, మధు, కొండలరావు ముత్యాల నరేష్, చరణ్, వంశీ, ఇమ్రాన్, సత్యనారాయణ, అంజి, అజయ్, సాయి, జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నహెచ్ బి కాలనీ వాసులు



శతఘ్ని న్యూస్: విజయవాడ: భవానీపురం 42వ డివిజన్ హెచ్ బి కాలనీ 450,300 ఎస్.ఎఫ్.టి బ్లాక్ లలో గత వారం రోజుల నుంచి త్రాగునీరు రావటం లేదు. ఈ సమస్యతో స్థానిక మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికార వైసీపీ మాత్రం సోద్యం చూస్తుండటమే కాకుండా నేను ఇక్కడ ప్రెసిడెంట్ ని మీరేదన్నా ఉంటే నాకు చెప్పాలని లేదంటే వాటర్ పైపులను డమ్మీ చేపిస్తాను అని, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు స్థానికులను బెదిస్తున్నారు. అంటే స్థానికులకు మంచినీళ్లు లేకుండా ఉండాలని అంటున్నారు అని జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష ప్రశ్నిస్తూ.. ఈ సమస్యపై కార్పొరేషన్ అధికారులతో మాట్లాడతానని, సమస్య పరిష్కారం కోసంకృషి చేస్తానని అనూష తెలియజేశారు.

## ఘనంగా జనసేన జెండాస్థూపం ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గం, సాకుర్రు గున్నేపల్లి గ్రామంలో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డిఎంఆర్ శేఖర్ ముఖ్యఅతిథిగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వైసీపీకి చెందిన సుమారు 60 మంది నాయకులు అధికార ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలకు తాము విసుగుచెంది జనసేన పార్టీలో జాయిన్ అవుతున్నట్టు తెలియజేశారు వారిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎంఆర్ శేఖర్ వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. డిఎంఆర్ శేఖర్ మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కలుపుకొని రేపు రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వం స్థాపించే విధంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు లింగోలు పండు,అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు ఆకుల సూర్యనారాయణ మూర్తి అల్లవరం మండల నాయకులు పోలిశెట్టి బాబులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బట్టు పండు, కొప్పుల నాగ మానస, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, వాకపల్లి వెంకటేశ్వరరావు, చెట్ల మంగతాయారు,తిక్క సరస్వతి, కొరుమిల్లి రాంబాబు, నాగాబత్తుల వెంకటేశ్వరరావు, ఆర్.డి.ఎస్ ప్రసాద్, నల్లా వెంకటేశ్వరరావు, అల్లాడ రవి, గంధం శ్రీనివాస్, పోలిశెట్టి దుర్గా ప్రసాద్, కరిముళ్ల బాబా, కంకిపాటి గోపి, పోలిశెట్టి కన్నా, సత్తి చిన్న, గంగాబత్తుల కిషోర్, నూకల రాజా, నిమ్మకాయల సాయి, మోటూరి సూర్య కిరణ్, గట్టెం వీరు, పోలిశెట్టి పవన్ మహేష్, నల్లా దుర్గారావు, నల్లా బ్రహ్మాజీ మరియు సాకుర్రు గ్రామ పెద్దలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులను మర్యాదపూర్వంగా కలిసిన బొంతు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు గొల్లమందల తాతారావు, నల్లి విజయరత్నం లను మర్యాదపూర్వంగా కలిసిన జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు.

## జనసేన పార్టీలో చేరిన గిరిజన యువత



శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండల పరిధిలోని కొర్రా గ్రామంలో 30 కుటుంబాలకు చెందిన యువత జనసేన పార్టీలో చేరటం జరిగింది. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మబలికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగింది. అయితే అధికారికంలోకి రాగానే ఇచ్చిన హామీలు మరచి యువతను మోసం చేసింది. అదే సమయంలో రోడ్లు, రవాణా, వైద్యం, మౌళిక వసతుల కల్పన వంటివి గాలికి వదిలేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన జనసేన పార్టీకి మాత్రమే సాధ్యమని భావించి యువత జనసేన పార్టీలో చేరటం జరిగింది. వారికి అరకు జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఇంచార్జ్ చెట్టి చిరంజీవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హుక్కుంపేట మండల నాయకులు బలిజ కోటేశ్వరపడాల్, డుంబ్రిగూడ మండల నాయకులు సీదరి దనేశ్వరరావు, మల్లికార్జున రావు, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేనపార్టీ ఆద్వర్యంలో ఉచిత త్రాగునీరు



శతఘ్ని న్యూస్: రాజోలు, బుధవారం మలికిపురం మండల జనసేన ఎంపిపి మేడిచర్ల వెంకటసత్యవాణి రాము దంపతుల పెళ్ళిరోజు సందర్బంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా గురువారం గొంది ఎంటిఆర్ కాలని మరియు సఖినేటిపల్లి పల్లిపాలెం ప్రాంత ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి జనసేనపార్టీ ఆద్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందని రాజోలు జనసేన నాయకులు మరియు జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024







## జనసేనలో పార్టీలో చేరిన మత్స్యకారులు

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: రాష్ట్ర జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ సమక్షంలో ఐ. పోలవరం మండలం భైరవపాలెం తీర్ధాలమొండి నుండి పోతాబత్తుల గోవిందరాజు, ఓలేటి బాబి, పోతాబత్తుల వెంకటరత్నం, సంగాడి నరసింహరాజుల ఆధ్వర్యంలో ఓలేటి మణి, రేఖాడి రాజు, కర్రి గణేష్, మల్లాడి శ్రీను, మల్లాడి వెంకట్రావు, వాడ్రెవు వర్మ, పెమ్మాడి నాగూర్, పిసింగి నాగూర్, అర్దాది వెంకట కామేష్, సంగాడి ధనబాబు మొదలగువారు సుమారు 200 మంది మరియు కాట్రేనికోన మండలం, పల్లం గ్రామం నుండి మల్లాడి సతీష్ ఆధ్వర్యంలో పట్టా కాసురాజు, అంగాడి శంకర్రాజు, మల్లాడి మహేష్, మల్లాడి ధర్మ, కర్రి వెంకటేష్, మల్లాడి శ్రీను మొదలగు 50 మంది వివిధ పార్టీల నుండి జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు పితాని బాలకృష్ణ గారి యొక్క సేవా దృక్పధం నచ్చి జనసేన పార్టీలోకి జాయిన్ అయినట్లు వారంతా తెలియజేశారు.ఈ సందర్భంగా పితాని బాలకృష్ణ మాట్లాడుతూ.. మత్స్యకార సోదరులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని యువత రాజకీయాల్లోకి రావాలన్నది మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆశయమని అన్నారు ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, రాబోయే రోజుల్లో మీ యువత అంతా పార్టీకి కష్టబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), ఐ పోలవరం మండల అధ్యక్షులు మద్దింశెట్టి పురుషోత్తం, ముమ్మిడివరం నగర పంచాయతీ అధ్యక్షులు కడలి వెంకటేశ్వరరావు (కొండ), ముమ్మిడివరం మండల అధ్యక్షులు దూడల స్వామి, ముమ్మిడివరం మండల నగర పంచాయతీ ఉపాధ్యక్షులు యలమంచిలి బాలరాజు, గుద్దటి విజయ్, పితాని రాజు, చిక్కం రామచంద్రుడు, విత్తనాల రవి, మొదలగువారు పాల్గొన్నారు.

## జయహో బి. సి మహాసభలో పాల్గొన్న పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: కాట్రేనికోన మండలం, కాట్రేనికోన గ్రామంలో తెలుగుదేశం జయహో బి. సి మహాసభలో పాల్గొన్న జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ వీరివెంట కాట్రేనికోన మండల జనసేన పార్టీ బి. సి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## చొల్లంగి గ్రామస్థుల రిలే నిరాహారదీక్షకు పితాని బాలకృష్ణ మద్దతు



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: తాళ్లరేవు మండలం, చొల్లంగి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబందించిన సుమారు 4 ఎకరాల ప్రభుత్వం భూమిని ఇండ్ల స్థలాల కోసం కాకినాడ రూరల్ వారికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ చొల్లంగి గ్రామ ప్రజలు తలపెట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలియజేసిన రాష్ట్ర జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు చొల్లంగి గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ముంచంగిపుట్టు మండల కమిటీ సమావేశం



శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గంలోని ముంచంగిపుట్టు మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.శ్రావణ కుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకోవటం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేసే చర్యల్లో భాగంగా పంచాయతీ కమిటీలు ఏర్పాటు చేయటం వంటి అంశాలకు సంబంధించి రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం అరకు జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఇంచార్జ్ చెట్టి. చిరంజీవి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు మండల అధ్యక్షులు శ్రీ అల్లంగి రామకృష్ణ మరియు ముంచంగిపుట్టు మండల నాయకులు జి సతీష్ కుమార్, కె చందు, పి మురళి, ఎం సూర్యనారాయణ, నాగేంద్ర, సన్యాసి, సాయి, గణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత రాజ్యాంగాన్ని అనుసరించాలన్న జగన్ బిసాయి

శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, కులధృవీకరణ పత్రాల సమస్య వెంటనే పరిష్కరించాలని బెంతో ఒరియా గిరిజనులు కొనసాగిస్తున్న నిరాహార దీక్ష 36వ రోజుకు చేరుకుంది. దీక్షలో పెద్ద బల్లిపుట్టుగ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులపెద్ద జగన్ బిసాయి మాట్లాడుతూ భారత దేశానికి 1947లో బ్రిటిష్ వారి నుండి స్వతంత్రం లభించినప్పటికీ 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులోకి అచ్చిందని గుర్తుగా ప్రతీ ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరపుకుంటున్నామని అప్పట్లో క్రీస్తు పూర్వం నుంచి వివిధ కులాలుగా గుర్తింపు ఉన్నప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం బెంతో ఒరియా గిరిజనుల జీవన స్థితిగతులను గుర్తింపబడి ఉందని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత కూడా వివిధ సామాజిక వర్గ కులాలను వివిధ ఓసీ, బీసీ, యస్టీ, యస్సిలుగా తదితర పొందుపరచినప్పుడు ఇప్పుడు అందులో ఏ ఒక్క కులాలను జన్మ హక్కును ఈ కులం కాదు అని చెప్పే హక్కు ప్రజాస్వామ్యంలో ఏ ఒక్కరికీ లేదని రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. పూర్వం నుంచి బెంతో ఒరియా గిరిజనులుగా 2003 వరకు యస్టీలుగా కులధృవీకరణ పొంది ఉన్నాము. కానీ రాజకీయ లబ్ది శ్వతువ్వేసంతో ఇచ్చాపురంలో గల బెంతో ఒరియా సామాజిక వర్గంని అణచి వేయడానికి పన్నిన కుట్రలో ప్రభుత్వమే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగన్ బిసాయి, దుదిస్టి మజ్జి, జయసేన్ బిసాయి, మనోహర్ దలై, కృష్ణ దలై తదితరులు పాల్గొన్నారు.




## ప్రేమ సమాజం ఆశ్రమంలో ఘనంగా డా. మిడతాన జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: విజయనగరం: రవి చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మరియు జనసేన పార్టీ విజయనగరం జిల్లా నాయకులు డా.మిడతాన రవికుమార్ జన్మదిన వేడుకలు విజయనగరం టౌన్ లో ప్రేమ సమాజం ఆశ్రమంలో ఘనంగా గురువారం మధ్యాహ్నం జరిగాయి. ప్రేమ సమాజంలో ఉన్న అవ్వలు, తాతలు మధ్య జరిగాయి. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇలా ఈ పుట్టినరోజుని తల్లిదండ్రులని అనాధలు చేసిన కొడుకు, కూతుళ్లు నిజమైన అనాధలుగా నేను భావించను, ఇలా ఈ పుట్టినరోజు వీళ్ళందరూ మధ్య భోజనం సమయంలో ఇలా కూర్చొని మాట్లాడి వాళ్లతో గడపడం చాలా సంతోషకరమైన సందర్భం. నా జీవితంలో ఇలా ప్రతి ఏటా నా పుట్టినరోజుకి పలు ఆశ్రమంలో అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఇలా ఏర్పాటు చేయడం నాకు చాలా సంతృప్తి అన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024

## ప్రజలందరికీ దగ్గరయ్యేందుకే జనసేన మహాపాదయాత్ర: బొర్రా






శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేందుకే జనసేన మహా పాదయాత్ర చేపట్టిందని సత్తెనపల్లి జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. మండలంలోని కొమరపూడి గ్రామం నుండి గురువారం ఉదయం పాదయాత్ర ప్రారంభించారు. అడుగడుగునా రైతులు, రైతు కూలీలు సామాన్య ప్రజలు ఆయా కులవృత్తుల వారితో మమేకమై జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ముందుకు సాగడం జరిగింది. పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో భాగంగా కొమెరపూడి ఆంజనేయ స్వామి గుడిలో, ఎర్రగుంటపాడు నాగేంద్ర స్వామి గుడిలో పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. జనసేన–టిడిపి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించడం జరిగింది. పాదయాత్రకు అడుగడుగున జనసేన, టిడిపి నాయకుల నీరాజనాలు పలికారు. కొమెరపూడి నుండి కొనసాగిన జనసేన మహాపాదయాత్ర. ఎర్రగుంటపాడు మీదుగా గార్లపాడు మీదుగా సత్తెనపల్లి పట్టణం వడ్డవల్లి ఆంజనేయ స్వామి గుడి వరకు చేరుకున్నారు చేరుకున్న జనసేన మహాపాదయాత్ర. గురువారం 16 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు, జనసేన నాయకులు. ఈ పాదయాత్రలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తెనపల్లి మండలం షేక్ రఫీ, చిలకా పూర్ణ, గంజి నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివ, తోట రామాంజినేయులు, షేక్ కన్నా, సురేష్, ఏసుబాబు, రుద్రజడ ఆంజనేయులు, రుద్రజాడ బుల్లి అబ్బాయి, శేషు, పసుపులేటి వేంకటేశ్వర్లు, పోకల శ్రీను, షేక్ రఫీ, పసుపులేటి మురళి, నక్క వెంకటేశ్వర్లు, షేక్ మీరవలి, కొడమల శ్రీను, నామాల పుష్ప, గట్టు శ్రీదేవి, మెద్దెం మహాలక్ష్మి, అంకారావు, నాయకులు, వీరమహిళలు, తెలుగుదేశం పార్టీ, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా పాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన అభిషిక్ కిషోర్ కి జనసేన రాయచోటి అసెంబ్లీ ఇన్చార్జ్ హసన్ బాషా మరియు జిల్లా నాయకులు రామ శ్రీనివాస్ ఇతర నాయకులు కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఆయనను సత్కరించారు. జిల్లాలో సుపరిపాలన అందించాలని జిల్లాలో బోగస్ ఓట్లను గుర్తించి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎలక్షన్ నిర్వహించాలని కలెక్టర్ కి తెలియజేశారు. అలాగే జిల్లా అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేయాలని అందరిని సమానంగా చూడాలని ప్రత్యేకంగా జనసేన నాయకులు ఇన్చార్జ్ మరియు జిల్లా నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి అసెంబ్లీ ఇంచార్జ్ షేక్ హసన్ బాషా అన్నమయ్య జిల్లా కో–ఆర్డినేటర్ రామ శ్రీనివాస్, జనసేన నాయకులు దినేష్, జిల్లా కార్యక్రమాల కార్యదర్శి రియాజ్, వెంకటయ్య, మురళి, రవీంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనంలో జనసేన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, సుండుపల్లె మండలంలో మంగళవారం “జనంలో జనసేన” కార్యక్రమం వెంకట రాజంపేటలలో జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారంచేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు “గాజు గ్లాస్”ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కె.తేజ, విశ్వనాథ్, పవన్కుమార్, సాయి కిరణ్, రమణ, మురళి, క్రిష్ణ, కిరణ్, సూర్య రెడ్డి, వినోద్, మురళి, తరుణ్, చంద్ర, బాలాజి, సాయి రెడ్డి, చిన్న, నికిల్, వినయ్, వెంకట సబ్బయ్య, రంగయ్య, శ్రీను, ఉదయ్, విజయ్ కుమార్, రాజంపేట జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, నంద్యాల హరి, అబ్బిగారి గోపాల్, బండ్ల నాగరాజు, ముత్యాల చలపతి, గాజుల మల్లి ఖార్జున, గురుప్రసాద్, పూల మురళి, నందీశ్వర్, మల్లెం తేజ, మిద్దె మల్లి ఖార్జున, గాలివారిపల్లి మోహన్, నరసింహ, నల్లంశెట్టి సునీల్, కోలాటం సురేంద్ర, నరసింహ, సున్నాపురాళ్ల పల్లి రసూల్, డిబిఎన్ పల్లి సునీల్ మరియు జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్, సుబ్రమణ్యం రాజు, గురివి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో మాటమంతి 18వ రోజు



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా 18వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ విన్సెంట్ ఫెర్రర్ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకొని వాటిపై స్పందించారు. అనంతపురం ఎమ్మెల్యే అధికార దాహంతో అవినీతికి పాల్పడుతూ నకిలీ ఓట్లను అధికారం అడ్డుపెట్టుకొని విచ్చల విడిగా సృష్టించాడని ఇక్కడ డివిజన్ లో ప్రజలను మేము జనసేన టీడీపీ సానుభూతి పరులమని మా ఓట్లను తీసేశారని సచివాలయాల చుట్టూ తిరిగి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా మా ఓట్లను ఎక్కించలేదని అన్నరన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి ఎన్నికలలో ఘోర ఓటమి చవిచూస్తారని గ్రహించి అవినీతి మార్గంలో నకిలీ ఓట్లను దాదాపు 20వేల వరకు ఎక్కించుకున్నాడని, అయినప్పటికీ అర్బన్ ప్రజలు ఈసారి వైకాపా అవినీతి పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని కచ్చితంగా ఈ సారి జనసేన టీడీపీ ఉమ్మడి పార్టీలకు ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇక్కడ స్థానికంగా మురుగు కాలువలు, మంచినీటి, వీధి దీపాల సమస్యలు ప్రధానంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న పోతుల సాయినాథ్




శతఘ్ని న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం: పి టి ఎమ్ మండలం టి సదుం గ్రామంలో గురువారం జయహో బీ సీ కార్యక్రమం తంబళ్లపల్లె నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు శంకర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టి డి పి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ తంబళ్లపల్లె నియోకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ.. బి సి, ఎస్ టి, ఎస్ సి, మైనార్టీ కులాలు అందరూ ఒక్క తాటిపై ఉండాలని అగ్రవర్ణ కులాలను కలుపుకొని వైఎస్ఆర్ అరాచక పకృతి సంపదను దోచుకుతింటున్న బకాసురున్ని తరిమి కొట్టి అభివృద్ధి పథంలో నడవాలి అంటే జనసేన & తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కొరారు. కార్యక్రమంలో పి టి ఎమ్ మండల అధ్యక్షుడు శంకర, కురబలకోట మండల అధ్యక్షుడు దామోదర్, ములకలచెరువు మండల ఉపాధ్యక్షుడు ఎస్. లక్ష్మణ పవర్ అఫ్ ది టీం అద్యక్షుడు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, మనోహర్ రాయల్ కందుకూరు నాగేంద్ర తెలుగుదేశం & జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024


## జనం కోసం జనసేన మహాపాదయాత్ర



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపే ధ్యేయంగా.. నిరంతరం ప్రజా క్షేమమే లక్ష్యంగా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమవుతున్న రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ బత్తుల బలరామకృష్ణని గెలిపించుకుని విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయం, వ్యాపారం అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేస్తూ కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గ్రామంలో ప్రతీఇంటికీ తిరుగుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.




## బత్తుల త్రిమూర్తులును గౌరవపూర్వకంగా కలిసిన "బత్తుల"



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ జడ్పీటీసీ మరియు ఎంపీపీ బత్తుల త్రిమూర్తులుని, మాజీ సర్పంచ్ మార్గాని ఆదినారాయణని ఇతర సీనియర్ నాయకులు వారి నివాసాల్లో గౌరవపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, రాష్ట్ర అభివృద్ధితో యువత భవిష్యత్తు కాపాడుకుందామని తెలియజేసారు. జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణతో భారీ విజయం తధ్యమన్నారు. అనంతరం బత్తుల త్రిమూర్తులు, మార్గాని ఆదినారాయణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా, సమిష్టిగా కృషి చేసి పనిచేయాలని కోరారు. తెదేపా జనసేన పార్టీల ఉమ్మడి ధ్యేయం వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు రెండు పార్టీలతోనే సాధ్యమన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణతో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి వైస్సార్సీపీ పార్టీ గద్దె దింపుదామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను మర్యాదపూర్వకంగా కలిసిన అతికారి దినేష్



శతఘ్ని న్యూస్: రాజంపేట పార్లమెంటు టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రహ్మణ్యంని ఆయన నివాసంలో రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాసులు, కొట్టే శ్రీహరి, గుగ్గిల నాగార్జున, జగిలి ఓబులేష్, కొత్తూర్ వీరయ్య ఆచారి, కొండల గారి రవి, నేతి వెంకటేష్, నరసింహ చారి, గుగ్గిల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ రామాంజనేయులుని కలిసి మద్దతు తెలిపిన సిటిఎం గ్రామస్తులు, రైతులు




శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం: సిటిఎం పంచాయతీ సిటిఎం గ్రామస్తులు, రైతులు, స్థానిక జనసేన నాయకుడు గంగాధర ఆధ్వర్యంలో బర్మా వీధిలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి తమ మద్దతు జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థికి ముకుమ్మడిగా గ్రామస్తులు అందరూ మద్దతు తెలుపుతున్నట్టు స్థానిక జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులుని కలిసి మద్దతు తెలియజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేనాని ఆశయాలు మెచ్చి పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని ఉమ్మడి అభివృద్ధిని గెలిపించుకుంటామని మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామస్తులందరూ వచ్చి పవన్ కళ్యాణ్ గారికి జనసేన పార్టీకి మద్దతు తెలియజేయడం శుభపరిణామం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని దానికి ఇదే సంకేతం అని ఇలాగే అందరూ ముందుకు వచ్చి మద్దతు తెలపాలని రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రజలు సహకరించాలని తమ మద్దతు తెలియజేయాలని మద్దతు తెలియజేసిన శెట్టి రాజా, బాలాజీ, శెట్టి శీన, కోసూరు వేమన్న, నాగరాజు, రామచంద్ర మరియు సందీప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కురువ సంఘీయుల ఆత్మీయ సమావేశం


శతఘ్ని న్యూస్: రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ సహకారంతో సుండుపల్లి మండల కురవ సంఘం అధ్యక్షులు జయరాం ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల నాయకులు జగిలి ఓబులేష్ అధ్యక్షతన టి.సుండుపల్లి మండలంలో కురువ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పాల్గొన్నారు. బాణసంచా కాలుస్తూ వారికి ఘనస్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ వారి కష్టాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దినేష్ మాట్లాడుతూ నేను సిద్ధం అంటున్న జగన్ మీ ప్రభుత్వం బీసీలకు చేసింది ఏమీ లేదని బీసీ సంక్షేమం కోసం ఏనాడైనా ఆలోచించారా బీసీలోని అన్యాయం చేసిన చరిత్ర నీది అన్న విషయం గుర్తు పెట్టుకో, జగన్ నిన్ను రాజంపేట ఎమ్మెల్యేని ఇంటికి సాగనంపడానికి రాజంపేట నియోజకవర్గ బీసీలు మరియు ప్రజలు కూడా మేము సిద్ధం అంటున్నారని అన్నారు. కురవ సంఘాలకు బీసీలోని అన్ని ఉపకులాల వారికి జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని వారి సమస్యలను అన్ని విధాలుగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్టే శ్రీహరి, గుగ్గిళ్ళ నాగార్జున, గుగ్గిల వెంకటేష్ జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024




## జనసేన విజయ యాత్ర – ఎపి నీడ్స్ పవన్ కళ్యాణ్ 50వ రోజు

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 50 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం గురువారం రేణిగుంట మండలం, మామండూరు పంచాయతీలోని మామండూరు, కుక్కల దొడ్డి గ్రామాలలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. 50వ రోజు కార్యక్రమానికి పూల వర్షంతో కేక్ కట్ చేసి ఘనంగా వినుతకి ఆహ్వానం పలికిన జనసైనికులు, వీర మహిళలు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో ఏ అభివృద్ధి ఈ 5 సంవత్సరాలలో జరగలేదని, సిసి రోడ్డు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, ఉపాధ్యక్షులు వాకాటి బాలాజీ, పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మి, నాయకులు బాలకృష్ణ, నరేష్, శంకర్, శ్రీనివాస్, గోవర్ధన్, వీర మహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న భాను ప్రకాష్ కి 20,000 ఆర్థిక సహాయం చేసిన శ్రీమతి వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కాసరం హరిజనవాడలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నపుడు 3 సంవత్సరాల వయసున్న తన కుమారుడు భాను ప్రకాష్ బ్లడ్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నాడని వేలూరు సిఎంసిలో చికిత్స పొందుతున్నాడని కాసరం హరిజనవాడకి చెందిన వి.ప్రభాకర్ వినుతకి తెలపడంతో అప్పటికప్పుడే 20,000 రూపాయలు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా. సిఎంసిలో హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి డిశ్చార్జ్ ఏర్పాట్లు చేసి , చెన్నె ఎగ్మోర్ హాస్పిటల్ లో ఉచిత చికిత్సకి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్రశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## జనసేన తీర్థం పుచ్చుకున్న దళితులకు అండగా జనసేన

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, దళితులకు అన్ని రకాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు సజ్జ సుబ్బు, కొనగల హరినాథ్ ఆధ్వర్యంలో పెంటపాడు కూనగారి పేటకు చెందిన యువత సుమారు 50 మందికి పైగా జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులకు మాయమాటలు చెప్పి అందరం ఎక్కిన తర్వాత అన్ని రకాలుగా మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ అనీ ఈ వైసీపీ ప్రభుత్వం దళితులపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, మహిళ నాయకురాలు కసిరెడ్డి మధులత, పెనుబోతుల సోమలమ్మా, చాపల రమేష్, మలబాకు చిట్టి, మన్నిడి రమేష్, నేదురు స్వామి నాయుడు, ముఖేష్, బొబ్బిలి శ్రీనివాస్, దిద్దే మధు, మాండ్ నేతి బాబు, దిద్దే సాయిబాబు, మూర్చ మహేష్ గెద్దాడ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.




## సిద్ధం అనే హోర్డింగ్ లను బ్యానర్లను తక్షణమే తొలగించాలి



శతఘ్ని న్యూస్: తిరుపతి: నగరంలో సిద్ధం అంటూ వెలసిన పెద్ద, పెద్ద హోర్డింగ్ లకు బ్యానర్లకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు, వాటికి చెల్లించవలసిన చలానా రుసుమును ఎవరు చెల్లించారు? ప్రభుత్వమా.. లేక అధికార పార్టీ నేతలా? ఎవరూ చెల్లించారు, ఎంత చెల్లించారో తెలియజేయాలని గురువారం వాటి వివరాలు తెలియాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయడం కొరకు కమిషనర్ గారిని జనసేన నేతలు కోరారు. జనసేన పార్టీకి సంబంధించి మా పార్టీ హోర్డింగ్ లు బ్యానర్లు వేసుకునుటకు మాకు కూడా పర్మిషన్ ఇవ్వవలసిందిగా ఆ పార్టీ నేతలు నగర అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, హేమ కుమార్, లక్ష్మి, కొండా రాజామోహన్, రాజేష్ ఆచారి, దినేష్ జైన్, మునస్వామి, గుట్టా నాగరాజు, కిషోర్, హిమవంత్, మనోజ్, హేమంత్, ఆది, పురుషోత్తం రాయల్, వంశీ, సుబ్బు, సాయి, పురుషోత్తం, నవీన్ లతో కలిసి జనసేన తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే టెంపుల్ సిటీ అయిన తిరుపతిలో వెలసిన సిద్ధం అనే ఫ్లెక్సీలను తొలగించాలని లేని పక్షాన యుద్ధం అని మేము కూడా మా పార్టీ ఫ్లెక్స్ లను కట్టడం జరుగుతుందని, ప్రతిపక్షాలు బ్యానర్లు కట్టుకోవాలంటే మాకు మాత్రం పర్మిషన్ ఎందుకు ఇవ్వరని, ఒకవేళ కట్టినప్పటికి ఎన్నో ఆంక్షలు పెట్టి, కట్టిన వెంటనే వాటిని తొలగిస్తారని, ఇది మంచి పద్ధతి కాదని, ఈ ఈ పద్ధతిని మార్చుకోవాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024






## కంచల గ్రామంలో పల్లె పధాన జనసేన



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, నందిగామ మండలం కంచల గ్రామంలో పల్లె పధాన జనసేన కార్యక్రమంలో నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొన్నారు. రమాదేవి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంచల గ్రామ ప్రజలు స్థానిక సమస్యలను రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ ఈ కంచల గ్రామంలో పర్యటిస్తున్నపుడు ఎన్నో సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారని, పాత కంచల గ్రామంలో సిసి రోడ్లపై కొన్ని చోట్ల డ్రైనేజీ పారుతోందని, ఇక్కడి ప్రజలు ఎలా జీవిస్తున్నారో తనకు అర్థం కావడంలేదని, దీని వలన దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ఇక్కడి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని, కొత్త కంచల యసి.కాలనీలో అంతర్గత డ్రైనేజీ సరిగా లేదని, దీని వలన ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కంచల గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో గ్రామ వాలంటీర్ ఒకరు నాతో మాట్లాడారనీ, అతను అవగాహన లోపంతో పొత్తుకు, విలీనంకి వ్యత్యాసం తెలియక మాట్లాడారని, అందుకు సభాముఖంగా నేను ఒకటే చెబుతున్నాను జనసేన టిడిపి పొత్తులో ఉంది విలీనం కాలేదు అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఇలాంటి ఎన్నో తప్పుడు వార్తలు సృష్టించి టీడీపీ జనసేన పార్టీల మధ్య చిచ్చు పెట్టాలని ఇరు పార్టీల కార్యకర్తల మధ్యలో గొడవలు పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు వీటిని దయచేసి నమ్మకండి ఇరు పార్టీల అధినేతలు మరియు నాయకులు వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేసే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఒక మంచి పరిపాలన అందించాలన్న ధ్యేయంతో ముందుకు వెళుతున్నారు ఇలాంటి సమయంలో వైసీపీ ప్రభుత్వం చేసే కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని మేము కోరుకుంటున్నాం అని అన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు లేవని యువత, మహిళలు, రైతుల బంగారు భవిష్యత్తు కోసం జనసేన – తెదేపా పార్టీలకు అండగా నిలవాలని రమాదేవి కంచల గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జనసేన – తెదేపా పార్టీలకు అండగా నిలవాలని రాబోయే జనసేన – తెదేపా ప్రభుత్వంలో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా షాజహాన్ బాషా జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: మదనపల్లి: జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలతో కలసి గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా జన్మదినం సందర్భంగా బాషాను శాలువాతో సన్మానించి, బొకే అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి, అల్లా, జీసస్ లు షాజహాన్ బాషా గారికి నిండు నూరేళ్ళ ఆయు ఆరోగ్యాలు ఐశ్వర్యాలను ఇవ్వాలని, పవన్ కళ్యాణ్ గారు పిలుపు నిచ్చిన విధంగా వైసీపీ రహిత ఆంధ్రప్రదేశ్, వైసీపీ విముక్త మదనపల్లి, రాజంపేట దిశగా పనిచేస్తామని పవన్ కళ్యాణ్ గారు, చంద్రబాబు గారు నిర్ణయించిన జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్ధి విజయానికి అందరం కలసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జిల్లా జాయింట్ సెక్రటరీలు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డెమ్మ, సెక్రటరీ నాగవేణి, సరోజ, స్వాతి, లవన్న, రూరల్ మండల ఉపాధ్యక్షులు కుమార్, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి, రూరల్ మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర, రాజారెడ్డి, విజయ్ కుమార్, గంగులప్ప, సెక్రటరీ జనార్దన్, నిమ్మనపల్లి ఉపాధ్యక్షులు అఫ్రోజ్, జాఫర్, జెస్వంత్ తదితరులు పాల్గొన్నారు.








## జగన్ పై యుద్ధానికి మేము సిద్ధం

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో రేచర్ల పేట ప్రాంతంలో పచ్చిపాల కోడిశ్రీను ఆధ్వర్యంలో దళితుల పధకాలు తీసేసిన జగన్ పై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడితే నా ఎస్.సిలు, నా ఎస్.టిలు, నా బి.సిలు అని అంటూ ఊదరగొట్టే కబుర్లు చెపుతూ మభ్యపెత్తి మోసం చేస్తున్నారనీ, అంబేడ్కర్ విగ్రహం పెట్టారు చాలా సంతోషం అభినందనీయమనీ, అంతటితో కడుపు నిండిపోతోందంటున్న మీ మాటలను ఖండిస్తున్నాము. మీరు అధికారంలోకి వచ్చాకా 27 దళితుల పధకాలను రద్దుచేసిన జగన్మోహన్ రెడ్డిపై యుద్ధానికి దళితులందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి సభపెట్టి సిద్ధం అన్నారనీ అందుకు ప్రతిగా మిమ్మల్ని దింపడానికి కాకినాడ సిటి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారంటున్నారనీ ముఖ్యంగా కాకినాడలోని దళితులు మొత్తం మీకు దూరమయ్యారనీ 15 సంవత్సరాల క్రితం జగన్ దివంగత తండ్రి హయాములో కట్టిన భవనం తప్ప ఇక్కడ ఈ ఐదు సంవత్సరాలలో ఏంచేసారో తెలపాలని డిమాండ్ చేసారు. నగరానికి దూరంగా ఎక్కడో ఇళ్ళు ఇస్తున్నామన్నది తప్ప ఇంకేం చేసారన్నారు. నగరంలో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని తూర్పారబట్టారు. దళిత డ్రైవర్ని చంపి ఇంటికి పార్సెల్ పంపిన ప్రభుత్వం మీదన్నారు. డాక్టర్ సుధాకర్ విషయం కానీ, ప్రసాదు శిరోముండనం కానీ ఇలాంటివి మీ హయాములో కోకొల్లలన్నారు. మీరు దళితులని అవసరానికి వాడుకుని ముంచేయడం తప్ప చేసిందేమీలేదని దెప్పిపొడిచారు. దళితులందరూ కూడా బటన్ నొక్కి నిన్ను దించడానికి సిద్ధంగా ఉన్నారని నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, బొడ్డుపల్లి వరప్రసాద్, శ్యాంబాబు, కిసిపెల్లి ప్రసాద్, ప్రదీప్, నాగేంద్ర ప్రసాద్, సత్య, వెంకటరమణ, శిరీష, గౌతమి, రమణమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.



